418) దేవగాంధారి

ప॥ అందుకే నే జింతించెదను అచ్యుత నీకరుణాగతుడ । సందడి నాభవ మిందువల్లనే సఫలంబాయనయ్యా ॥

చ॥ వొకనీనామము వొగి దలంచిన । అకలంకం బగునాపాపంబులు అన్నియు బారణేసెనె ।

****************************************************************************************************



****************************************************************************************************

అకటా తక్కిన అనంతనామములు । వొకట నుపవాసములున్నవోయయ్యా ॥

చ॥ హరి నీపాదము లవి రెండే । పరమును నిహమును నాకొసగెను పయిపైగృపతోడ ।
ధర నీయనష్టకరములు తా మేమి- । సిరు లిత్త మనుచు చెలగీనయ్యా ॥

చ॥ ఇల నీదాస్యం బిది యొకటే । సిలుగులభవములజిలుగు మాన్పె నదె చిత్తముతహ దీర ।
యెలమిని శ్రీవేంకటేశ్వర నీ విదె । తలపున బాయక దక్కితివయ్యా ॥